మార్చి 2012 సంపుటి 5, సంచిక 2

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES ONE WORLD ONE HUMANITY





## మాస్టర్ చెన్నైలో

మాస్టర్ గారు నూతన సంవత్సర వేడుకల అనంతరం 'గాయత్రి' కి వెళ్ళడానికి సిద్ధమైనప్పటికీ అస్వస్థత కారణంగా విశ్రాంతి తీసుకోవడానికి నిర్ణయించుకున్నారు.

ఆ రోజు సాయంకాలం దేశవ్యాప్తంగా అలానే విదేశాల నుండి వచ్చిన అభ్యాసీలు మాస్టర్ గారిని కలవడానికి వేచి ఉన్నారు. ఆయన తన కార్యాలయం నుండి బయటకు వచ్చి "నన్ను కలవడానికి మీరు ఇంత ఓపికగా వేచి ఉండగలిగినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. అని అంటూ తరవాత వరండాలో దాదాపు పది నిముషాలు నిలుచుని మాట్లాడుతూ తన అమూల్యమైన సమయాన్ని అక్కడ ఉన్న వారితో గడిపారు. జర్మనీ, ఫ్రాన్స్, మొదలైన దేశాల నుండి వచ్చిన అభ్యాసీలు అక్కడ ఉండగా వారితో "జర్మనీ దేనికో ప్రసిద్ధి, ఫ్రాన్స్ బ్రెడ్ కు ప్రసిద్ధి, ఇటలీ కాఫీ కి, అలాగే భారతదేశం ఆధ్యాత్మికతకు ప్రసిద్ధి" అని నవ్వుతూ అన్నారు.

జనవరి 4న మాస్టర్ ధ్యానమందిరంలో సత్సంగాన్ని నిర్వహించారు. మరునాడు భార్గవ్ లండన్ కు వెళుతున్నందున మాస్టర్ ఉదయం 4 గంటల కల్లా నిద్ర లేచి భార్గవ్ కు వీడ్కోలు పలికారు. తరవాత మాస్టర్ బయట కూర్చుని సుమారు 5.30 కు కాఫీ త్రాగారు.

7 వ తేదీ మీడియా టీమ్ వర్క్ షాప్ కు వెళ్ళి ఆ రోజు అంశమైన 'సోదరభావం' పై ప్రసంగించారు. శ్రోతలను ప్రశ్నిస్తూ ఆయన తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. "మీరందరూ నిజమైన అభ్యాసీలేనా? మీరు నిజమైన అభ్యాసీలయితే సోదరభావం పై వర్క్ షాప్పు ఎందుకు నిర్వహించాల్సి వస్తోంది?" అని ప్రశ్నించారు. సమైక్యంగా కలిసికట్టుగా పనిచేయడానికి సమర్థత లేని వ్యక్తుల అహంకారం నుండి తలెత్తిన వర్గవైషమ్యాలు, అభిప్రాయబేధాలు, విభేధాలు గురించి మాట్లాడుతూ తాను అభ్యాసీలతో సహా అన్నింటినీ వదలివేసి, బాబూజీ మహరాజ్ కాలంలో లా గుప్పెడు అభ్యాసీలతో ఉండటానికి ఇష్టపడతానని, తన మిషన్‌లో జరిగే పరిణామాల పట్ల ఆవేదనను వ్యక్తం చేసారు. తరవాత ఇలా అంటూ, "ఇతరుల ప్రజ్ఞాపాటవాలను గుర్తించలేనంత, అత్యంత మేధస్సు గల మీ శిరస్సులలో కొంత అర్థవంతమైన ఆలోచనను మీరందరూ తీసుకు రాగలుగుతారని ఆశిస్తున్నాను" అని అన్నారు. సోదరభావాన్ని మాటల్లో గాక చేతల్లో చూపించవలసిన అవసరాన్ని ఆయన గుర్తు చేసారు.

### జనవరి 8, 2012 ఆదివారం.

సత్సంగం నిర్వహించి మాస్టర్ కాటేజ్ కు తిరిగి వచ్చిన తరవాత రష్యన్ పాఠాలను నేర్చుకోవడానికి తిరిగి తన కార్యాలయానికి వెళ్ళారు. అభ్యాసీలు వరుసగా క్రమశిక్షణతో నిలబడి ఉండడాన్ని గమనించి, నవ్వుతూ, "ఈ ఉదయం మీరందరూ అద్భుతమైన సత్సంగాన్ని రుచి చూశారు. నానుండి ఇంకేమీ ఆశించవద్దు" అని అన్నారు.

రష్యన్ బాష పాఠాలు ముగిసిన తరవాత తన కార్యాలయంలో కొందరు అభ్యాసీలతో మాట్లాడసాగారు. భాషల గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు." ఒక కొత్త బాషను నేర్చుకోవడమనేది మొదట్లో మాత్రమే కష్టంగా ఉంటుంది. కొన్ని భాషలను నేర్చుకునే ప్రకియ మొదలుపెట్టిన తరవాత ఆపై మిగతా భాషలను నేర్చుకోవడం మరింత సులభమవుతుంది." సంతోషమనేది మీరు భావించే దాని కన్నా మరింత విలువైనది." "నాకు తెలియని వాటన్నింటితో నేను చాలా ఆనందంగా ఉన్నాను."

### జనవరి 10, 2012 మంగళవారం.

ఫ్రాన్స్, వెనిజులా నుండి దాదాపు నలభై మంది అభ్యాసీలు ధ్యానమందిరంలో మాస్టర్ గారి కొరకు సమావేశమై ఉండగా మాస్టర్ అక్కడకు వచ్చి వారి నందరినీ పలకరించారు." ఇక్కడెవరైనా కొత్త అభ్యాసీలు ఉన్నారా? "అని మాస్టర్ అడగగానే కొందరు అభ్యాసీలు తమ చేతులు ఎత్తారు. ఒక అభ్యాసీ "మాస్టర్, నేను ఐదు సంవత్సరాల నుండి సాధన చేస్తున్నాను, నేను కూడా కొత్త అభ్యాసీనా? అని అడగగా అందుకాయన కాదు కాదు నువ్వు మంచి అభ్యాసీవి" అని అనగానే అందరూ నవ్వులు పంచుకున్నారు. నేను ఏభై సంవత్సరాల నుండి అభ్యాసీని కానీ నాకు కూడా ఇంకా ప్రశ్నలున్నాయి." అన్నారు. కళలలోని సాంప్రదాయ జ్ఞానాన్ని నేర్చుకున్నట్లుగా కాకుండా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని స్వీకరించగలగాలి. బాబూజీ మహరాజ్ జ్ఞానం అనే భారీ బాండాగారం కానీ



ఆ కుళాయిని తిప్పి దాన్ని అందుకోగలిగినవారు ఒక్కరూ కూడా లేరు.

ఒక సెమినార్లో ఎంతో ఇవ్వాలని తాను కోరుకున్నప్పటికీ అందుకోవడానికి అభ్యాసీలు ఒక్కరు కూడా సిద్ధంగా లేనందున దాన్నంతా వాతావరణంలోనికి వదలివేయాల్సివచ్చినందుకు బాబూజీ మహరాజ్ కంట తడి పెట్టడాన్ని తాను చూశానని మాస్టర్ చెప్పారు .

ఎవరో అడిగిన ప్రశ్నకు జవాబుగా, " ధన్యవాదానికి, కృతజ్ఞతకు మధ్య తేడా ఏమైనా ఉందా అన్న ప్రశ్నకు మాస్టర్ " ఉంది, హృదయం నుండి వచ్చేది కృతజ్ఞత అయితే ధన్యవాదమనేది మనస్సు నుండి వస్తుంది" అన్నారు.

## జనవరి 11, 2012 బుధవారం

మాస్టర్ ఉదయం సత్సంగాన్ని నిర్వహించి పది వివాహాలు జరిపారు. మధ్యాహ్నం జమ్మూ లోని నూతన ఆశ్రమాన్ని స్కైప్ ద్వారా ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించారు. ప్రజంటేషన్ తరవాత తాను స్వయంగా అంతా తిరిగి చూసినట్లుగా ఉందని అభ్యాసీలు దీన్నే ప్రారంభోత్సవంగా భావించి ధ్యానమందిరాన్ని ఉపయోగించవచ్చునని అన్నారు.

జనవరి 12 న మాస్టర్ "గాయత్రి"కి వెళ్ళి 14న ఉదయం 9 గంటలకల్లా ఆశ్రమానికి తిరిగి వచ్చారు.

## జనవరి 15, 2012 ఆదివారం

మాస్టర్ ఒమేగా స్కూల్ 12 తరగతి పిల్లలనందరినీ బ్రంచ్ కు ఆహ్వానించారు. బ్రంచ్ అనంతరం మాస్టర్ బయటకు వచ్చి ఎండలో కూర్చున్నారు. పిల్లలను మాత్రమే తనకు ఎదురుగా కూర్చోమని చెప్పి వారితో చాలా సమయం మాట్లాడుతూ ఉన్నారు." విజయం కొరకు ఎదురుచూడకూడదు కానీ వైఫల్యాన్ని మాత్రం పొందకూడదని అన్నారు. విద్య, నైతికత స్కూలోనే గాక ఇంట్లో కూడా నేర్పించాలి అదెలా ఉండాలంటే ఇరుప్రక్కలా ఒడ్డులతో ముందుకు సాగిపోయే నదిలా ఆ బోధన కొనసాగాలని అన్నారు. రెండు ఒడ్డులూ లేని నది అంటూ ఏదీ ఉండదు. నది ఎప్పుడూ మధ్య బాగంలో వేగంగా ప్రవహిస్తుందనే విషయాన్ని



తెలుసుకుని ముందుకు సాగడానికి మనమెల్లప్పుడూ రెండు తీరాలనూ వదలి నది మధ్యలో ప్రయాణం చేయాలి" అని అన్నారు.

జనవరి 17 – 22 తేదీలలో మాస్టర్ రష్యా సెమినార్తో, రష్యా మరియు పూర్వ CIS దేశాల నుండి వచ్చిన అభ్యాసీలతో మాట్లాడుతూ తీరిక లేకుండా ఉన్నారు. ప్రతీ రోజూ వారికి సిట్టింగ్స్ ఇస్తూ, మాట్లాడుతూ సమయాన్ని గడిపారు. సుమారు 500 మంది ఉన్న వారితో గడుపుతూ మాస్టర్ చాలా సంతోషంగా కనిపించారు. కాటేజ్ లో వాళ్ళకు రాత్రి భోజనానికి ఆతిధ్యాన్ని ఇస్తూ, వారిలో కొందరిని ప్రిఫెక్టులుగా సిద్ధం చేస్తూ, తన కాటేజ్ నుండి CCTV ద్వారా సోదరులు చక్రపాణి, కమలేష్ పటేల్, పి ఆర్ కృష్ణ ల ప్రసంగాలను చూస్తూ గడిపారు.

జనవరి 17 –19, 2012 తేదీలలో పాల్గొన్నవారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మాస్టర్ ఇలా అన్నారు :

### సౌశీల్యనిర్మాణం:

ఆధ్యాత్మికత జీవనానికి అతి ముఖ్యమైన ఏకైక అంశం ఇది. కోరికలనేవి బయట ఎక్కడో లేవు అవి అంతరంగంలో ఉంటాయి. కోరికలు ఎల్లప్పుడు నిద్రావస్థలో ఉండి బయట అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు సమయానికి అవి మేల్కొంటాయి. సహజమార్గంలో గల విశిష్టమైన పరిష్కారంతో ఈ కోరికలను, వ్యామోహాలను సమూలంగా తొలగించడమే సరైన పద్ధతి.

### కోరికలు, అవసరాలు :

మన జీవితాలను సరైన రీతిలో మలచుకోవడాన్ని నేర్చుకుని, కోరికలు అవసరాల నడుమ గల వ్యత్యాసాన్ని తెలుసుకోగల సమర్థతను వృద్ధి చేసుకోవాలి. ప్రాథమికావసరాలైన కూడు, గుడ్డ, నీడ అనేవి ఉంటాయి గానీ కోరికలు మాత్రము తీర్చబడవు" అని చెప్పారు. ప్రకృతితో సారూప్యం చెందునట్లు నిష్కపటంగా, నిరాడంబరంగా ఉండుము" అన్న బాబూజీ మహరాజ్ సందేశాన్ని మాస్టర్ గుర్తుచేశారు.





## ట్రిచీ లో మాస్టర్

జనవరి 23 సోమవారం మాస్టర్ ట్రిచీ కు విమానంలో బయల్దేరారు. అది తన వ్యక్తిగత పర్యటన అయినప్పటికీ "అక్కడకు చాలా మంది అభ్యాసీలు వస్తున్నారు". అని మాస్టర్ అనగానే మీరు అందరికీ అనుమతిని ఇచ్చారు అని ఎవరో అనగా, అందుకు స్పందిస్తూ ఇదెలా ఉందంటే లార్డ్ ఆఫ్ ది రింగ్స్ లో ఫ్రోడో గేండాల్ఫ్ తో "షైర్ లో సగం మందిని ఆహ్వానించాను మరి మిగతా వారు ఎలాగయినా వస్తారు, అన్నట్లుంది" అని ఆయన అన్న మాటలకు అందరూ ఎంతగానో నవ్వులను పంచుకున్నారు.

సుమారు 142 మంది అభ్యాసీలు మాస్టర్ గారితో కలసి వెళ్ళగా, దాదాపు అరవై మంది రష్యన్ అభ్యాసీలు రోడ్డు మార్గం ద్వారా వెళ్ళారు. 24వ తేదీ ఉదయాన నులివెచ్చని సూర్య కాంతిలో కూర్చుని ప్రకృతిని, పక్షుల కిలకిలారావాలను, బెల్లం నుండి వచ్చే సువాసనను ఆస్వాదిస్తూ కూర్చుని ఉన్నారు. అత్యంత సూక్ష్మ వాతావరణాన్ని అక్కడున్న వారు అందరూ విశిష్టమైన ఆశీస్సులుగా అనుభూతి చెందారు. సంభాషణల నడుమ ఆయన "డబ్బుని ఇవ్వడం లేదా తీసుకోబోమని ప్రతీ ఒక్కరూ ప్రతిజ్ఞ చేసినట్లయితే అవినీతికి అవకాశమే ఉండదు" అని అన్నారు .

25 ఉదయం సత్సంగాన్ని మాస్టర్ నిర్వహించి తరవాత అక్కడున్న వారితో సోదరులు గణేష్, కుమరేష్ ల వయోలిన్ కచేరీ 28 తేదీన జానకీ ఫామ్స్ లో ఏర్పాటు చేయగా మాస్టర్ ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆస్వాదించారు. క్రొత్తగా పుట్టిన లేగదూడలకు మాస్టర్ పద్మ, మధురామ్ అని పేర్లు పెట్టారు. జనవరి 29 న మాస్టర్ రెండు వివాహాలు జరిపారు .

30న మాస్టర్ తంజావూర్ వెళ్ళవలసి ఉండగా అస్వస్థత కారణంగా విదేశాల నుండి వచ్చిన అభ్యాసీలు వెంట రాగా సోదరులు కమలేష్ పటేల్ తంజావూర్ వెళ్ళారు. అక్కడ రెండు సత్సంగాలను నిర్వహించి ఆశ్రమాన్ని, అభ్యాసీ నివాస గృహసముదాయానికై తీసుకున్న భూమిని సందర్శించారు.

### ఫిబ్రవరి 2, 2012 గురువారం

ట్రిచీ ఆశ్రమంలో జరిగిన పూజ్య లాలాజీ మహరాజ్ జన్మదినవేడుకలకు సుమారు 2000 అభ్యాసీలు హాజరయ్యారు. మాస్టర్ చెన్నైకు 6వ తేదీన బయలుదేరారు .

### చెన్నైకు తిరిగి రాక

మాస్టర్ చెన్నైకు ఫిబ్రవరి 6వ తేదీన తిరిగి వచ్చారు. మన జీవితాలలో విధి తన పాత్రను ఎలా పోషిస్తుందో చెపుతూ ఒమర్ ఖయ్యామ్ చెప్పిన మాటలను ఇక్కడ ఉదహరించారు.





సంభాషిస్తూ "పిల్లల బాధ్యతను స్వీకరించండి. పిల్లల పట్ల, స్త్రీల పట్ల బాధ్యత వహించని సమాజం ఎటువంటిదయినా అది వికాసం చెందదు" అని అన్నారు.

26న అభ్యాసీలందరనూ రాత్రి భోజనానికి జానకీ ఫార్మ్స్ కు ఆదరంగా ఆహ్వానించారు. 27న ఉదయపుటెండలో కూర్చుని, మాస్టర్ ఈ కింది విషయాలను చెప్పారు :

❖ బాబూజీ ఎడమ కన్ను ఎప్పుడూ క్రిందకి చూస్తున్నట్లుగా ఉండేది. ఒకసారి సేనాయనను కంటి పరీక్ష చేయించుకోవలసినదిగా అభ్యర్ధించగా అందుకాయన ఆ కన్నుతో ఎప్పుడూ హృదయంపై దృష్టి నిలిపి ఉంచుతానని, మరో కన్నుతో బాహ్యంగా చూస్తానని అన్నారు.

❖ మనలను మేల్కొలిపేది వేదనే, సంతోషం కాదు.

❖ పూర్వపు రోజుల్లో వాల్వ్ రేడియోలు ఉండేవి. BBC వినాలంటే స్టేషన్ అందుకునే వరకూ చాలా సేపు ట్యూన్ చేస్తూ ఉండాల్సి వచ్చేది. మీ హృదయాన్ని కూడా మీరు అటువంటి విధంగానే ట్యూన్ చేసుకోవాలి.

"ఇదంతా రాత్రి-పగళ్ళ చదరంగం, ఇందులో విధి మనుషులనే పావులతో ఆడుతూ, ఇటూ-అటూ కదుపుతూ, కట్టేస్తూ, హతమారుస్తూ, ఒకటొకటిగా మరల తనలోకి తీసేసుకుంటుంది."

మన జీవితానికి మనమెంతగా ప్రణాళికలు వేసినప్పటికీ విధి తనదైన క్రమంలో ఎలా పని చేస్తుందో చెప్పడానికి ఆయన ఈ వాక్యాలను ఉదాహరణగా తెలిపారు.

లోతైన సిట్టింగ్ ల తరువాత లేచి పనులలో నిమగ్నమవ్వడానికి చాలా కష్టంగా ఉంటోంది అని బాబూజీ మహరాజ్ తో అన్నప్పుడు, ఆయన ఇలా అన్నారు, "శరీరానికి కర్మ చేయడమే ప్రాణం అయితే, కర్మ లేకుండా ఉండటం ఆత్మ యొక్క ప్రాణం" అన్నారు. ఇంకా ఇలా అంటూ, వ్యక్తిలో ఆత్మ ఎదుగుతున్న కొద్దీ, వ్యక్తి కర్మ లేని స్థితిలో ఉండడానికి ఇష్టపడతాడు. ఆయన దీనికి, 'సహజ సమాధి' స్థితికీ సంబంధం ఉందన్నారు. సహజ సమాధిలో ఎరుకతో ఉన్నప్పటికీ, సంపూర్ణంగా లీనమై, కర్మ లేని స్థితిలో ఉంటాడు. దీని తరువాత, మాస్టర్, "ఇక నేను నిద్రపోవాలి, కాని నేను నా సంకల్ప శక్తిని ఉపయోగించి కొంచెం పని చేయబోతున్నాను" అన్నారు.



## ఫిబ్రవరి 8, 2012 బుధవారం

'Angels and Demons' పుస్తకం పేరును చెపుతూ మాస్టర్ హాస్యంగా ఈ సృష్టిలో రెండూ ముఖ్యమైనవే అని అన్నారు. తరవాత శివుని గురించి మాట్లాడుతూ, ఆయన మంచుతో కప్పబడి ఉన్న కైలాసపర్వతంపై కూర్చుని ఉండగా, ఋషులు, మునులు, దేవతలు, అసురులు, అలానే రాక్షసులు కూడా ఆయనకు సభాసదులుగా ఉంటారన్నారు. శివతాండవాన్ని సృష్టి మొత్తం తిలకిస్తుంది. విష్ణుభగవానుని గురించి అడిగినప్పుడు మాస్టర్ ఇలా అన్నారు, దయకు, ఔదార్యానికి విష్ణువు చిహ్నమని ఆయనకు అటువంటి సభాసదులు ఎవరూ లేరని అన్నారు.

మాస్టర్ "గాయత్రి"లో ఒక వారం రోజులు గడిపి ఫిబ్రవరి 18 న మణపాక్కం తిరిగి వచ్చారు.



ఈ విధంగా అసలైన ఆధ్యాత్మిక శిక్షణ మనస్సును సుశిక్షితులుగా, క్రమబద్ధంగా తయారుచేస్తుంది. ఇంద్రియ, మనశ్శక్తుల యందు మితభావాన్ని ప్రతిష్ఠించి అంతరాత్మలో తేలికదనాన్ని ప్రవేశింపచేస్తుంది. అప్పుడే ఆంతరంగిక మనశ్శాంతి, ప్రశాంతతలు లభించి ఉన్నత స్థితులకు పోగలుగుతాము .

బాబూజీ మహరాజ్, సత్యోదయం.

# నూతన ప్రచురణలు




హార్ట్ స్పీక్ 2006
మళయాళం




హార్ట్ స్పీక్ 2009
ఇంగ్లీష్




ట్రూత్ ఎటర్నల్
తెలుగు




వాట్ ఈజ్ సహజ్ మార్గ్
ఇంగ్లీషు




ఎటర్నల్ మెమొరీస్ వాల్యూం – 1

పాశ్చాత్య అభ్యాసులు కొందరు పూజ్య బాబూజీ మహరాజ్ తో ఉన్న అమూల్యమైన చిన్న-చిన్న వీడియో క్లిప్పింగుల సంకలనం ఇది. దీనిలో పూజ్య బాబూజీమహరాజ్, షాజహానుపూరులోని జీవనంపై చిత్రీకరించినవి, బసంత్ పంచమి వేడుకలు, అలానే 1982 లో ఢిల్లీలో జరిగిన బాబూజీ జన్మదిన వేడుకలు, యూరప్ పర్యటనల దృశ్యాలు ఇందులో చోటు చేసుకున్నాయి.




హార్ట్ స్పీక్ 2009

పూజ్య గురుదేవులు 2009 సంవత్సరంలో యిచ్చిన ప్రసంగాలన్నింటి MP3 ఆడియో CD ఇది. ఈ సంకలనంలో మొత్తం 34 ప్రసంగాలు ఉన్నాయి .




నామినేషన్ ఆఫ్ ది సక్సెసర్

కోల్కతా 3,2011 నాడు పూజ్య గురుదేవులు సోదరులు కమలేష్ పటేల్ ను తన ఆధ్యాత్మిక వారసునిగా గా ప్రకటించడం అలానే ముంబై, అహ్మదాబాద్, చెన్నై లలో ఆయనను అభ్యాసీలకు అధికారికంగా తన వారసునిగా పరిచయం చేస్తూ ఇచ్చిన సందేశాలు దీనిలో ఉన్నాయి. సోదరులు కమలేష్ పటేల్ మాస్టర్తో, అలానే బాబూజీ మహరాజ్ తో ఉన్న అరుదైన కొన్ని ఫొటోలు కూడా చివరిలో ఇందులో ఉన్నాయి.




ఇన్సాన్ బనో

అక్టోబర్ 9,2011 న గౌహతీ లో మాస్టర్ ఇచ్చిన ప్రసంగం 'ఇన్సాన్ బనో' శీర్షికతో విడుదల చేశారు. గుర్గావ్ ఆశ్రమంలో ప్రభావవంతంగా జరిగిన సమావేశపు సంభాషణలు, ఈ రెండు కూడా హిందీలో ఉన్నాయి. సోదరులు కమలేష్ పటేల్ ను అక్కడ ఉన్న అభ్యాసీలకు తన వారసునిగా పరిచయం చేస్తున్న దృశ్యం కూడా దీనిలో ఉంది.

# 140 వ వార్షిక జన్మదిన మహోత్సవాలు

పూజ్యశ్రీ లాలాజీ మహరాజ్



"అందుకని, ఓ సత్యాన్వేషకులారా ! ఆనందాన్ని గురించి మీరు నిజంగా అన్వేషిస్తున్నట్లయితే, మీరు మీలోనే ఉండేందుకు ప్రయత్నించండి; మీ ఆత్మలోనే ఆ ఆనందాన్ని వెదకండి; ఆత్మ యొక్క వివిధ దశలను గురించిన జ్ఞానాన్ని పొందండి; సత్యాన్వేషకులుగా మారండి. అప్పుడు మీరు శాశ్వత ఆనందాన్ని పొందగలుగుతారు."

పూజ్య లాలాజీ మహరాజ్
CWRC (Lalaji) pg. 293


బెంగుళూరు

## కర్ణాటక

బెంగుళూరులోని పరంధామ్ ఆశ్రమంలో జరిగిన పూర్తిరోజు కార్యక్రమంలో సుమారు 1200 మంది అభ్యాసులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపన్యాసాలు ముగిసిన తర్వాత, గురువుల వాక్యాలపై ఒక క్విజ్ కార్యక్రమం జరిగింది. అభ్యాసులు ఆత్మావలోకనం చేసుకుని, ఆ వాక్యాలను తాము ఏవిధంగా అర్థం చేసుకున్నారో చెప్పవలసి ఉంటుంది. వారు పరివర్తన చెందేందుకు సహాయపడే విధంగా, అభ్యాసుల ఆత్మావలోకనం మీదనే ఆరోజు కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

హుబ్లీలో, కార్యక్రమంలో పాల్గొనేందుకు అత్యధిక సంఖ్యలో, అంటే 225 మంది అభ్యాసులు బేలూరు, ధార్వాడ్, గడగ్, నవల్‌గుండ్, నావ్‌నగర్, పుద్కుల్‌కట్టి, సిర్సి కేంద్రాల నుండి వచ్చారు. 'హి, హుక్కా అండ్ ఐ' నుండి ఒక డీవీడీని ప్రదర్శించారు. తర్వాత 'కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రామచంద్ర (లాలాజీ)' నుండి కొన్ని అంశాలమీద అభ్యాసులు మాట్లాడారు. భజనలు, ప్రశ్నలు–సమాధానాలు ముగిసిన తర్వాత, యువత ప్రదర్శించిన 'ద్రౌపది గర్వభంగం' అనే నాటిక ఆ రోజు కార్యక్రమాలను మరింతగా ఆ రోజు కార్యక్రమం యొక్క శోభను పెంచింది. అనంతరం సత్సంగంతో ఆ రోజు కార్యక్రమాలు ముగిసాయి. చాలామందికి ఆశ్రమాన్ని విడచి వెళ్ళాలని అనిపించనంతగా అక్కడ వాతావరణం నెలకొని ఉంది.


ఆళువా


హుబ్లీ

## కేరళ

ఆళువాలో సత్సంగానికి ఎర్నాకులం, ఇద్దికి జిల్లాల నుండి అభ్యాసులు హాజరయ్యారు. సత్సంగం తర్వాత ఒక చిన్న ఉపన్యాసం, తదుపరి లాలాజీ జీవితం మీద ఒక నాటిక ప్రదర్శించారు. వివిధ కేంద్రాలనుండి వచ్చిన అభ్యాసులు, ప్రిఫెక్టులూ తమ అనుభవాలను, లాలాజీపై తమ అభిప్రాయాలనూ పంచుకున్నారు. సో. ఇ. రాధాక్రిష్ణన్ ఆశ్రమాన్ని గురించి ఒక పద్యాన్ని ఆలపించారు.

కాసరగోడ్‌లో, "హెవెన్" అనే పేరుతో యూరోపియన్ సెమినార్ మీద తీసిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. అనంతరం ఉపన్యాసాలు, గోల్డెన్ సైలెన్స్, భజనలు, లాలాజీ జీవితం మీద ఒక చిన్న ప్రదర్శన జరిగాయి. సత్సంగంతో ఆనాటి కార్యక్రమం ముగిసింది.

హుమ్నాబాదులో జరిగిన కార్యక్రమానికి, గుల్బర్గా, బీదర్ సెంటర్ల చుట్టూ ఉన్న కేంద్రాల నుండి సుమారు 300 మంది అభ్యాసులు హాజరయ్యారు. హుమ్నాబాదులో ఒక ఫంక్షన్ హాలులో అక్కడి అభ్యాసులు అద్భుతమైన ఏర్పాట్లు చేసారు. అభ్యాసులు లాలాజీ గురించి మాట్లాడారు. పిల్లలు భరతనాట్యాన్ని ప్రదర్శించారు. సోదరుడు ఎస్.ఏ. ఖాజీ, బృందం వేణుగానంతో అందరినీ అలరించారు.


హుమ్నాబాదు


శ్రీ గంగానగర్


జోధ్‌పూర్


అల్వార్

## రాజస్థాన్

గంగానగర్లో, సో. పరాస్ పరీక్ ఇంట్లో 120 మంది అభ్యాసులు సమావేశమయ్యారు. సత్సంగ్ తర్వాత లాలాజీ మహరాజ్ జీవితాన్ని గురించి చదివి వినిపించారు. క్రమశిక్షణను ఎలా పాటించాలి, భండారాలలోను, తమ తమ వ్యక్తిగత జీవితాలలోనూ కూడా సహనాన్ని ఎలా అలవరచుకోవాలి అనే అంశం మీద సో. మున్నీ లాల్ మాట్లాడారు. లాలాజీ జీవిత చరిత్రను తెలిపే ఒక సీడీని ప్రదర్శించారు. మధ్యాహ్న భోజన విరామం తర్వాత, 'సచ్చా ప్యార్', "ప్యార్ బఢాయే" అనే మాస్టరుగారి సందేశాల వీడియోలను ప్రదర్శించారు. ప్రతి అభ్యాసీ నిష్కపటంగా, సహృదయంతో ఈ మహోత్సవాలకు హాజరయ్యారు. ఆదివారం సత్సంగాలకు, భండారాలకూ క్రమం తప్పకుండా వచ్చేవిధంగా అభ్యాసులందరికీ సెంటర్ ఇన్ ఛార్జ్ సో. మున్నీ ప్రేరణ నిచ్చారు.

జోధ్‌పూర్ ఆశ్రమంలో 385 మంది అభ్యాసులు, 62 మంది పిల్లలూ సమావేశమయ్యారు. "గురు శిష్యుల మధ్య సంబంధం" అనే అంశం మీద చక్కగా తయారుచేసిన ఒక లఘునాటిక (స్కిట్) ను అభ్యాసులు ప్రదర్శించారు. ప్రేమతోను, ఎంతో ఉత్సాహంతోనూ పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. లాలాజీ జీవితంపై ఒక డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన తర్వాత సాయంత్రం సత్సంగం జరిగింది.

అల్వార్ ఆశ్రమంలో 190 మంది అభ్యాసులు సత్సంగాలతో, పిల్లలకు ఒక ఆటల కార్యక్రమం, అభ్యాసులకు 'ఒక నిముషం మాట్లాడు' కార్యక్రమాలలో పాల్గొని ఆరోజు అంతా గడిపారు. ఎన్నో సద్గుణాలకు, సత్ప్రవర్తనకూ నిదర్శనంగా నిలచిన లాలాజీ జీవితాన్ని అందరూ గుర్తు చేసుకున్నారు. మాస్టరుగారు తరచూ చెప్తున్న, నిస్వార్థ ప్రేమ, సేవలు ఆనాటి ప్రధాన సూత్రాలుగా నిలిచాయి.

భిల్వారా ఆశ్రమాన్ని, షాపురా, గంగాపూర్, శికర్, బిజయ్‌నగర్, బనేడా వంటి చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చిన వందమంది అభ్యాసులు అలరించారు. సత్సంగం తర్వాత లాలాజీ జీవితం పై ఒక ప్రదర్శన, భజనలూ జరిగాయి. పుస్తకాల నుండి లాలాజీ మహరాజ్ బోధనలను చదివారు, ఉత్తేజాన్ని కలిగించే కొన్ని సంఘటనలనూ వివరించారు. యువత "విధేయత" మీద ఒక నాటికను ప్రదర్శించారు.

## మహారాష్ట్ర

ముంబయ్‌లో గల పన్వేల్ ఆశ్రమానికి సుమారు 600 మంది అభ్యాసులు వచ్చారు. లాలాజీ మహరాజ్ జీవితంలోని వివిధ సంఘటనలను లఘు నాటికల (స్కిట్స్) ద్వారా, పుస్తకాల నుండి చదవడం ద్వారా, భజనల ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. మధ్యాహ్న భోజన విరామం తర్వాత లాలాజీ మహరాజ్ చిత్రాన్ని ప్రదర్శించారు.

పూనేలో, సత్సంగం, బ్రంచ్, భజనల తర్వాత, సత్సంగం యొక్క గంభీరతను (సీరియస్‌నెస్) గురించి, ప్రాధాన్యతను గురించి మాస్టరుగారు చెప్పిన ఒక దృశ్య సందేశాన్ని (clip) ప్రదర్శించారు. అనంతరం 'అనంతవాణి' నుండి సేకరించిన కొన్ని అంశాలతో కూడిన అంశాలతో లాలాజీ మహరాజ్ జీవితం మీద ఒక ప్రదర్శన జరిగింది. లాలాజీ చలనచిత్రం నుండి కొన్ని భాగాలను ప్రదర్శించి, ప్రతి భాగం తర్వాత అభ్యాసులు ఆ అంశం పై ఆత్మావలోకన చేసుకుని, తమ అభిప్రాయాలను అందరితోనూ పంచుకునే అవకాశం ఇచ్చారు.

లాలాజీ వ్యక్తిత్వంలోని సూక్ష్మ విషయాలమీద అభ్యాసులు తమ దృష్టిని కేంద్రీకరించారు. అందరితోనూ ఆయన ఒకే విధంగా ఉండేవారన్న విషయాన్ని గమనించారు. భౌతికత్వం, ఆధ్యాత్మికత్వాల సమతుల్యత కలిగిన సమ్మేళనంగా, లాలాజీ గారి జీవితం ఎంతో అందంగా రూపొందింది అని తెలుసుకున్నారు. సాయత్రం సత్సంగానికి ముందు భరతనాట్య ప్రదర్శన జరిగింది .

లాసూర్‌లో (ఔరంగాబాద్ దగ్గర) చుట్టూ ఉన్న కేంద్రాలనుండి సుమారు 150 మంది అభ్యాసులు హాజరయ్యారు. తన జీవితంపై సహజ మార్గ ప్రభావం అనే అంశం మీద సోదరుడు సంజయ్ భాటియా, ఆదివారం సత్సంగ్ ప్రాముఖ్యత మీద సోదరి అనుసూయా మాట్లాడారు. గురువు ప్రాముఖ్యతపై సోదరుడు సునీల్ చంద్రన్ మంత్రముగ్ధులను చేసే ఒక ప్రెజెంటేషన్ ఇచ్చాడు. సాయంత్రం సత్సంగంతో ఆరోజు ముగిసింది.

## అస్సాం

గౌహతిలో, సత్సంగంతో ఉత్సవ కార్యక్రమం ప్రారంభమయ్యింది. తర్వాత, లాలాజీ గారి నిరాడంబర జీవిత శైలి, వారు తమ గృహ సమస్యలను పరిష్కరించిన తీరుల గురించి ఉపన్యసించారు. ఎఖోస్ న్యూస్ లెటర్ జనవరి 2012 సంచిక మీద ఒక క్విజ్‌ను నిర్వహించారు. అది అభ్యాసులందరినీ ఎఖోస్ చదివేటట్లు ప్రోత్సహించింది. పిల్లలకు చిత్రలేఖన పోటీని నిర్వహించారు.


పూనే


ముంబయ్


గౌహతి


మీర్జాపూర్


లక్నో

## ఉత్తర్ ప్రదేశ్

లక్నో ఆశ్రమంలో సుమారు 500 మంది అభ్యాసులు హాజరయ్యారు. సత్సంగ్ తర్వాత, లాలాజీ జీవిత కథను చదివి వినిపించారు. తర్వాత లాలాజీ చలన చిత్రాన్ని ప్రదర్శించారు. అది చూసిన ప్రతి ఒక్కరినీ తమ జీవితాలను ఆత్మావలోకనం చేసుకునేటట్లు ఉత్తేజపరచింది. అభ్యాసీ సోదరీలు భజనలు పాడారు. పిల్లలు ఒక నృత్య ప్రదర్శన ఇచ్చారు. "జీవితంలో ఏది జరిగినా మన మేలుకోసమే" అనే నాటికను యువత ప్రదర్శించారు. వాతావరణ మంతా ఆహ్లాదకరంగా, మనోహరంగా మారింది. ప్రతి ఒక్కరూ మాస్టరుగారి కృప నిండిన హృదయాలతో తమ గృహాలకు తిరిగి వెళ్ళారు.

మీర్జాపూర్‌లో, ఈ మధ్యనే కొన్న ఆశ్రమ స్థలంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించారు. సో. R.R.K.త్రివేదీ కూడా విచ్చేసారు. ఈ సందర్భంగా కొందరు ప్రిఫెక్టులు మాట్లాడారు. ఒక సాంస్కృతిక కార్యక్రమం, మాస్టరుగారిమీద ఒక వీడియో ప్రదర్శన జరిగింది. సత్సంగంతో ఆనాటి కార్యక్రమం ముగిసింది.


తిరుప్పూర్

## ఉత్తరాఖండ్

కాశీపూర్ సెంటర్‌లో, సత్సంగం తర్వాత లాలాజీ మహరాజ్ జీవితం మీద ఉపన్యసించారు. లాలాజీ జీవితంలోని సద్గుణాల గురించి చర్చించేందుకు అక్కడ ఉన్న సుమారు 45 మంది అభ్యాసులను రెండు బృందాలుగా విభజించారు. ఆ బృందాలు తమ చర్చలద్వారా బయటపడిన అంశాలను నివేదించగా, వాటిమీద స్పష్టీకరణలు, వివరణలూ ఇవ్వడం జరిగింది. అందరూ ఆదిగురువు పట్ల భక్తిప్రపత్తులతో, అత్యంత గౌరవంతో, ప్రేమతో ఆ రోజంతా లాలాజీ మహరాజ్ గారి స్మరణలో గడిపారు. మధ్యాహ్న భోజన విరామం తర్వాత, కొన్ని భజనలను ఆలాపించారు. సాధన మీద స్పష్టీకరణలు, వివరణలూ పూర్తయిన తర్వాత, సత్సంగంతో ఆ రోజు కార్యక్రమాలు ముగిసాయి.

## ఒరిస్సా

కటక్‌లో, ఒరిస్సా జోనుకు చెందిన 136 మంది అభ్యాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్సంగ్ తర్వాత, మానవాళి ఆధ్యాత్మికాభివృద్ధికి లాలాజీ మహరాజ్ బోధనల గురించిన చర్చలో పాల్గొనడానికి అభ్యాసులు మరల సమావేశమయ్యారు. చర్చలు ఎంతో ఉల్లాసంగా సాగాయి. యువకులైన అభ్యాసులు ఈ చర్చల్లో పాల్గొనడం ఎంతో ప్రోత్సాహకరంగా కనిపించింది. ప్రిఫెక్టుల సమావేశం, ఓపెన్ హౌస్ కార్యక్రమం (దీనిలో 15 మంది పాల్గొన్నారు), ఒక సాంస్కృతిక ప్రదర్శనా నిర్వహించబడ్డాయి.

## తమిళనాడు

తిరుప్పూరులోని డైమండ్ జుబిలీ పార్కు, తిరుప్పూరు, చుట్టుపక్కల కేంద్రాల నుండి వచ్చిన 750 మంది అభ్యాసులతో నిండిపోయింది. సత్సంగాలతో పాటు, ముగ్గురు మాస్టర్లపై ప్రసంగాలు, ప్రదర్శనలూ (ప్రెజెంటేషన్సు) ఒక బ్రహ్మానంద భరితమైన వాతావరణాన్ని సృష్టించాయి. ఒక్కొక్క సారి, గురువర్యుల జీవితాలను సున్నితంగా స్పర్శించినప్పుడు, దానికి ప్రతిస్పందనగా, సమ్మిళితంగా హృదయాలు కరిగిపోయాయి. రుచికరమైన ఉపాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం తేనీటి విందుతో అభ్యాసులను ఆదరించారు. గురుదేవుని కృపతో నిండిన హృదయాలతో అభ్యాసులు తమ గృహాలకు తిరిగివెళ్ళారు.

## ఝార్ఖండ్

ఛత్ర కేంద్రంలో జరిగిన ఆనాటి కార్యక్రమానికి ఛత్రా, హజారీబార్గ్ కేంద్రాలనుండి సుమారు 30 మంది అభ్యాసులు హాజరయ్యారు. ప్రశ్నలు-సమాధానాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాంచీ కేంద్రాన్ని పూర్తిరోజు కార్యక్రమానికి అందంగా అలంకరించారు. లాలాజీ జీవితాన్ని గురించిన చలనచిత్రాన్ని ప్రదర్శన తర్వాత కొన్ని భజనలు జరిగాయి.

జంషెడ్‌పూర్‌లో 38 మంది అభ్యాసులు పాల్గొన్న ఆనాటి కార్యక్రమంలో, "అనంతవాణి" పుస్తకం నుండి కొన్ని భాగాలను చదివారు. తర్వాత ఉపన్యాసం, ప్రశ్నలు-జవాబులు కార్యక్రమమూ జరిగాయి.


కాశీపూర్


కటక

# ఆశ్రమాభివృద్ధి

## జమ్మూ ఆశ్రమం



జమ్మూ ఆశ్రమం

భారత దేశానికి అత్యంత ఉత్తర దిక్కున గల జమ్మూ-కాశ్మీరులో రంజిత్‌పూర్, గోల్‌గుజ్రాల్, జమ్మూలో ప్రప్రథమంగా ధ్యాన కేంద్రం, ఆశ్రమం వెలసింది. ఇది సుమారుగా రైల్వే స్టేషను నుండి 10 కిలోమీటర్ల దూరంలోను, విమానాశ్రయానికి 11 కిలోమీటర్ల దూరంలోనూ బస్‌స్టాండుకు 6 కిలోమీటర్ల దూరంలోనూ ఉంది.

2011 ఫిబ్రవరి 2వ తేదీన ఆశ్రమంకోసం ఒక ఎకరం స్థలాన్ని కొని, సుమారు 2800 చదరపు అడుగుల విస్తీర్ణంలో వంటగది/భోజనశాల తో కూడిన నిర్మాణం జరిగింది. విడిగా ధ్యాన మండపాన్ని నిర్మించేంతవరకూ, దీనినే ధ్యానానికి ఉపయోగిస్తారు.

2012 జనవరి 11వ తేదీన, జమ్మూ ఆశ్రమాన్ని దర్శించినప్పుడు ఎలా కనిపిస్తుందో ఆ విధంగా తీసిన వీడియోను, ఫొటోలతో కూడిన ఒక ప్రెజెంటేషన్‌నూ మాస్టరుగారు చెన్నయ్ ఆశ్రమ కార్యాలయంలో తిలకించారు. దానిని చూసిన తర్వాత, " నేను ఇప్పటికే ఆశ్రమంలోనికి ప్రవేశించాను, ఆశ్రమ ప్రారంభం జరిగింది. ఈ హాలులో ఈ రోజే ధ్యానాన్ని ప్రారంభించండి "అని మాస్టరు చెప్పారు. ఆ రోజే సాయంత్రం 5 గంటలకు తొలి సత్సంగం జరిగింది, అప్పటినుండీ సత్సంగాలు క్రమం తప్పకుండా జరుగుతూనే ఉన్నాయి."


థార్వాయ్ ఆశ్రమం





పయ్యనూర్ ఆశ్రమం

## థార్వాయ్, ఉత్తరప్రదేశ్

1983 లో, అలహాబాద్ నగరానికి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న థార్వాయ్ నుండి కొందరు మిషనులో చేరారు. వాళ్ళు సత్సంగానికి అలహాబాద్ వస్తూ ఉండేవారు. ప్రిఫెక్ట్ సో. ఎల్.కె. త్రిపాఠి, సో. సుభాష్ చంద్ర మిశ్రా గార్ల ప్రయత్నాల వలన, సుమారు 800 చదరపు మీటర్ల స్థలం కొని, 2006 మార్చి 22 వ తేదీన రిజిస్ట్రేషన్ జరిగింది.

స్థానిక ఎమ్ ఎల్ ఏ, ఎమ్ పీ గార్లు తమకు ప్రభుత్వం వారు కేటాయించిన నిధులలోనుండి కొంత ఆర్థిక సహాయంతో, 1000 చదరపు అడుగుల (25' x 40') విస్తీర్ణంలో ఒక ధ్యాన మండపాన్ని నిర్మించారు. దానికి అవసరమైన అదనపు సౌకర్యాలను అభ్యాసులు నుండి అందిన విరాళాలతో సమకూర్చారు. ఈ ధ్యాన మండపాన్ని 11, 2011 డిసెంబరు నాడు సోదరులు యు.ఎస్. బాజ్‌పాయ్ గారు లాంఛనప్రాయంగా ప్రారంభించి, సత్సంగ్ నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అలహాబాదు నుండి, చుట్టుపట్ల కేంద్రాలనుండి అభ్యాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పయ్యనూర్ ఆశ్రమం, కేరళ

కన్నూరు జిల్లాలో, పయ్యనూర్-ఛిమేని రహదారిలో, పయ్యనూరు నుండి పది కిలోమీటర్ల దూరంలో ఈ ఆశ్రమం ఉంది. రమణీయమైన ప్రకృతి సౌందర్యంతో అలరారుతున్న ఈ మూడు ఎకరాల స్థలాన్ని అభ్యాసులు 2007 లో కొని, మిషనుకు విరాళంగా ఇచ్చారు. ఈ ఆశ్రమ స్థలం ప్రక్కనే అభ్యాసులు ఒక కాలనీని ఏర్పాటు చేసుకున్నారు. 100 మందికి ధ్యానం చేసుకోడానికి సరిపోయే ఒక తాత్కాలిక ధ్యాన మండపాన్నికూడా నిర్మించారు. ప్రస్తుతం, 60 నుండి 75 మంది అభ్యాసులు క్రమం తప్పకుండా ఆదివారం సత్సంగానికి హాజరవుతున్నారు.

2012, 29 జనవరి న ఆదివారం సత్సంగ్ తర్వాత , సుమారు 75 మంది అభ్యాసులు ఆ ఆశ్రమ స్థలంలో సమావేశమయ్యారు. అక్కడ వంటగది, మరుగుదొడ్ల సముదాయాలకు సెంటర్ ఇన్‌ఛార్జ్ సో. కున్ని కన్నన్ శంకుస్థాపన జరిపారు. తర్వాత అందరూ అక్కడ ధ్యానం చేసారు. ఒక పెద్ద ధ్యాన మండపము, మాస్టరుగారి కాటేజీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

## ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం – 2

బణశంకరి ఆశ్రమం, బెంగుళూరు



బెంగుళూరులోని బణశంకరి ఆశ్రమంలో మూడు దశలలో (అక్టోబరు 16, నవంబరు 5–6, 26–27, 2011) 36 మంది అభ్యాసులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసుల సాధనను గాఢతరం చేసి, మాస్టరుతో వారి సంబంధాన్ని బలోపేతం చెయ్యడం, సహజ మార్గాన్ని గురించి లోతైన జ్ఞానాన్ని అందించి, ఆధ్యాత్మికాభిలాషులకు సహజమార్గ ముఖ్యాంశాలను సమర్థవంతంగా వివరించగలిగిన సామర్థ్యాన్ని కల్గించడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం.

సామూహిక చర్చలతో ప్రారంభించబడిన ఈ శిక్షణా కార్యక్రమం, క్రమక్రమంగా, ఇచ్చిన అంశం మీద కొందరు అభ్యాసుల బృందంతో మాట్లాడే విధంగా మారింది. ఆ తర్వాత వాళ్ళు ఇచ్చిన సూక్తి యొక్క అర్థం మీద రెండు–మూడు నిముషాల సేపు వేదిక మీద మాట్లాడారు. చివరికి అభ్యాసులు, విద్యార్థులు, గృహస్థులు మొదలైన వారితో కూడిన ఒక ప్రేక్షక బృందాన్ని ఉద్దేశించి, ఇచ్చిన అంశం మీద ఇరవై నిముషాలసేపు మాట్లాడమన్నారు. ఇచ్చిన అంశాల మీద శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసీ తన ఆలోచనలను వ్యక్తపరచగలిగే సామర్థ్యాన్ని, భావ వ్యక్తీకరణ నైపుణ్యాన్నీ శ్రద్ధగా గమనించి, వాటిని మెరుగుపరచుకునేందుకు కొన్ని సలహాలను ప్యానెల్ సభ్యులు అందించారు.

సో.జీ. సుభ్రమణ్యా, సో. కృష్ణమూర్తి, సో. ప్రభాకర్, సో.జి. సత్యనారాయణ, సోదరి మాధురిగార్లతో కలిపి సోదరులు బి శ్రీనివాస గారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సాధన, లక్ష్యం, ఆకాంక్షల మీద యూత్ సెమినార్

హైదరాబాద్.




ఫిబ్రవరి 2012, 10 – 12 వ తేదీవరకూ హైదరాబాద్ జోనల్ ఆశ్రమంలో జరిగిన సెమినార్‌లో 55 మంది అభ్యాసులు, 12 మంది ప్రిఫెక్టులూ పాల్గొన్నారు. మాస్టరుగారి సూక్తులు, మిషన్ రిట్రీట్ సెంటర్ల ఫొటోలు ఉత్తేజకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు దోహదం చేసాయి .

సాధన, డైరీ వ్రాయడం మీద మొదటి సెషన్ జరిగింది. దీని తర్వాత పాల్గొన్న వారందరికీ వ్యక్తిగత సిట్టింగులు ఇవ్వడం జరిగింది. పాల్గొన్న అభ్యాసులు తమ దైనందిన సాధనలో వచ్చే అవరోధాలకు తగిన పరిష్కారాలను కనుగొనేందుకు ప్రిఫెక్టులతో కొంత సేపు గడిపారు.

శనివారం నాడు, మాస్టరుగారి రెండు ఉపన్యాసాల ప్రతులను ఇచ్చి, వాటిని చదివి, వాటి భావం మీద లోతుగా ఆలోచించమన్నారు. మధ్యాహ్న భోజన విరామం తర్వాత, అభ్యాసులు ఆటల్లో పాల్గొన్నారు. అది వారి చిన్నతనపు మధుర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చింది.

కార్యక్రమంలో పాల్గొన్నవారిని ఉద్దేశించి సో. మల్లిక్ మాట్లాడారు. సో.బాలాజీ 'లక్ష్యం' మీద మాట్లాడారు. సహజ మార్గ లక్ష్యం మీద తమ అభిప్రాయాన్ని, దానిని తాము ఎలా అర్థం చేసుకున్నది, సాధనతో ఎలా పురోగతి సాధించిందీ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసులు పరస్పరం వ్యక్తపరచుకున్నారు. రాత్రి భోజనానంతరం ఒక వీడియోను ప్రదర్శించారు.

సత్ప్రవర్తనను పెంపొందించుకోవడం యొక్క ప్రాముఖ్యత మీదనే ఆదివారం కార్యక్రమం కేంద్రీకృతం అయ్యింది. 'సత్ప్రవర్తనను కలిగి ఉండడం' మీద మాస్టరుగారు ఇచ్చిన సందేశపు వ్రాత ప్రతులను ఇచ్చారు. చిన్న చిన్న మార్పులు చేసుకుంటూ, మన ఆకాంక్షలకు సరిపోయే విధంగా మనము మన జీవితాన్ని ఎలా మలచుకోవాలి, అనే అంశం మీద సోదరి అర్చన ఒక ఇంటర్ ఏక్టివ్ సెషన్‌ను నిర్వహించారు.

మధ్యాహ్నం, మాస్టరుగారి వీడియోను ప్రదర్శించారు. దానితర్వాత మౌనంగా ఆత్మ పరిశీలన (ఇంట్రాస్పెక్షన్) జరిగింది. కార్యక్రమం నిర్వహించిన తీరుపై పాల్గొన్న వారు వ్యక్త పరచిన అభిప్రాయాలు (ఫీడ్ బ్యాక్) చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇలాంటి సెమినార్లను చాలా తరచుగా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసులు కోరారు.

## స్పోర్ట్స్ డే

జైపూర్, రాజస్థాన్.

జనవరి 2012, 1 తేదీన జైపూర్ కేంద్రం వారు 'స్పోర్ట్స్ డే' ని నిర్వహించారు. దాదాపు 120 మంది అభ్యాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అభ్యాసుల మధ్య ఐకమత్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హోపింగ్ రేస్, టగ్ ఆఫ్ వార్, సీనియర్ సిటిజన్ రేస్ వంటి పోటీలు నిర్వహించారు. గెలిచిన వారికి, క్రమశిక్షణ పాటించిన పిల్లలకూ బహుమతులు పంచారు. కొత్త సంవత్సరం తొలిరోజునే నిర్వహించిన ఈ పూర్తిరోజు కార్యక్రమం, పాల్గొన్న అభ్యాసుల హృదయాలలో క్రీడా స్ఫూర్తిని, సోదర భావాన్ని, క్రమశిక్షణనూ పెంపొందించింది.



# ఎస్సై ఈవెంట్ సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్

## అహ్మద్ నగర్

ఫిబ్రవరి 11న ఎస్సై ఈవెంట్ టీం బహుమతులను అందచేయడానికి పాల్గొన్న స్కూళ్ళకు వెళ్లారు. వారు గెలుపొందినవారిని సత్కరించడానికి శ్రీ శివాజీ సైనిక్ స్కూల్, షివ్ షంకర్ విద్యా మందిర్ లకు విచ్చేశారు. ఈ సంవత్సరం అహ్మద్ నగర్ సెంటర్ జోనల్ స్థాయిలో రెండు బహుమతులను అందుకున్నది. సహజమార్గ సాధనను తెలుసుకోవాలనే ఉత్సాహాన్ని చూపినందుకు ఒక ఓపెన్ హౌస్ ను ఫ్యాకల్టీ సభ్యులకు నిర్వహించడం జరిగింది.

## నాసిక్

ఫిబ్రవరి 11, పాల్గొన్నవారికి, గెలుపొందినవారికి ఒక ఫంక్షన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పది మంది విధ్యార్దులు వారి తల్లితండ్రులతో కలిసి పాల్గొన్నారు. ఫిబ్రవరి SRCM, గురించి క్లుప్తంగా పరిచయాన్ని ఇస్తుండగా అక్కడ ఉన్న ముప్పై మంది శ్రోతలూ ఏకాగ్రతను చూపారు. సక్రమ జీవనానికై యువతలో మార్పు తీసుకు రావడానికి మిషన్ నిర్వహిస్తున్న పాత్రను అందరూ హర్షించారు. సోదరులు. టాంక్ బహుమతులతో పాటూ వారికి ఒక పెన్ ను, 'Tell me Master' పుస్తకాన్ని కూడా అందచేశారు.



## బెంగుళూర్

బణశంకరి ఆశ్రమంలో బహుమతుల ప్రధానోత్సవంలో మంగుళూర్ కు చెందిన 16 సంవత్సరాల బహుమతి గ్రహీత యషస్వీ నాయక్ ఇలా చెప్పింది, "మంగ్ళూర్ లో మమ్మల్ని మా నాన్నగారు ఒంటరిగా వదలి వెళ్ళుతున్నప్పుడల్లా, నేను నిత్యపూజా కార్యక్రమాలను చేయవలసి వచ్చేది. దానినే నేను ఆధ్యాత్మికత అని అనుకునే దానిని. ఈ రోజు ఇక్కడకు వచ్చిన తరవాత మీ అందరి నుండి విన్న తరవాత మానవాళికి సేవ చేయడమే ఆధ్యాత్మికత అని తెలుసుకున్నాను."

విధ్యాసంస్థల నుండి 30 మంది అతిధులు, 11 మంది బహుమతి గ్రహీతలు అక్కడకు వచ్చారు. దక్షిణ కర్ణాటక జోన్ నుండి సుమారు 330 విధ్యా సంస్థలు 3300 విధ్యార్దులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# BMA-8 వ వార్షికోత్సవ వేడుకలు

### కోల్కతా, పశ్చిమ బెంగాల్

## డిసెంబర్ 24 ,2011

చలికాలపు ఒక ఉదయాన దాదాపు డబ్బై మంది దుర్గాపూర్, బోన్పాల్, ఫరక్కా, ఝార్కండ్ రాష్ట్రం, కోల్కతా నుండి అభ్యాసీలు ఈ సంధర్భంగా సమావేశమయ్యారు. ఉదయం సమావేశంలో 'ధ్యానం' అంశాన్ని మధ్యాహ్నం సమావేశానికి 'నిర్మలీకరణ' అంశాన్ని తీసుకున్నారు. అంతరంగంలోని దివ్య జ్యోతితో మరల అనుసంధానమవ్వడానికై పాల్గొన్నవారందరినీ ఐదు నిమషాల సేపు ధ్యానం చేయవలసినదిగా కోరారు. ఫెసిలిటేటర్లను కేటాయిస్తూ ఐదు విభాగాలుగా వారిని విభజించి చదివి వినిపించిన దశనియమాల, అలానే ఎంపిక చేసిన నియమపు





నిగూఢమైన అర్ధం పై మనస్సును లగ్నం చేయవలసినదిగా కోరడమైనది. చిల్డ్రన్ సెంటర్ వారు పిల్లలకు నిర్మాణాత్మకమైన వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేసి రోజంతా వారికి తీరిక లేకుండా చేశారు.

## డిసెంబర్ 25 – పిల్లల్కు స్పోర్ట్స్ డే.

ఆదివారం సత్సంగం తదుపరి సావత్సరిక స్పోర్ట్స్ డే ను చిల్డ్రన్ సెంటర్ వారు నిర్వహించారు. పిల్లలు, పెద్దవారు, అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంతో ఆనందించారు. పండగ రోజు భోజనం లాంటి భోజనం తరవాత, బహుమతులు పంచడం జరిగింది. సాయంకాలం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది. వినోదాత్మకమైన ఈవారాంతంలో పాల్గొన్నవారందరూ పునరుజ్జీవింపబడి తమ సాధన పట్ల అంకిత భావన కలిగిన నూతనోత్తేజంతో వెనుతిరిగారు.

## సౌశీల్యనిర్మాణం పై కార్యక్రమం

బికనీర్ రాజస్థాన్



జనవరి 2012, 1 వ తేదీ కు అభ్యాసీలు "సౌశీల్య నిర్మాణం ప్రాముఖ్యత" పై ఒక హాఫ్ డే కార్యక్రమ నిర్వహణతో స్వాగతం పలికారు. పాల్గొన్నవారిని మూడు విభాగాలుగా విభజించి ప్రతీ విభాగానికి సౌశీల్య నిర్మాణం, ప్రవర్తన, ప్రేమ, అణుకువ, త్యాగం, వంటి అంశాలను, నాలుగు అంశాలుగా కేటాయించారు. చర్చల సారాంశాన్ని ప్రతీ గ్రూపు ప్రతినిధి వివరించాల్సి ఉంటుంది. అభ్యాసీ సమాజానికి ప్రతిరూపంగా ఉండాలని ఈ ప్రపంచాన్ని ప్రేమ, త్యాగం, స్వీయవికాసాల తో అభ్యాసీ మార్చగలగాలని మాస్టర్ కోరుకోవడాన్ని ఈ అంశాలు ఎత్తి చూపుతున్నాయి.సోదరులు మాన్సింగ్ ఇందా "స్వీయవికాసం ద్వారా వ్యతిరేకపు ఆలోచనను తొలగించుట "పై మాట్లాడారు. మన దిశగా మాస్టర్ గారి అంకితభావనవలోని, ప్రేమలోని పైశిష్ట్యానికి మనము ప్రత్యామ్నాయం ఏం చెయాలో తెలుపుతూ సోదరులు కమలేష్ పటేల్ ఇచ్చిన ఈ మైల్ సందేశాన్ని సోదరులు అనిల్ కుమార్ చదివి అందరికీ వినిపించారు. అందరకూ ధన్యవాదాలను తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

## ట్రైనింగ్ వర్క్ షాప్ – ప్రింట్ డిజైన్

ముంబై

'ప్రింట్ డిజైన్ ' పై ఒక రెండు రోజుల వర్క్ షాప్ ను డిసెంబర్ 31, 2011, జనవరి 1, 2012 తేదీలలో వస్వేల్ ఆశ్రమంలో నిర్వహించారు. మిషన్ కు బ్రోచర్స్, కాటలాగ్స్, పోస్టర్స్, బుక్స్, డిజన్ చేయతలచిన అభ్యాసీలకు దీన్ని నిర్వహించారు. పూనే, ముంబై, జల్గావ్, నాసిక్ ల నుండి పదిహేను మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

డిజైనింగ్ ప్రామాణికాలతో, ప్రాథమిక నియమాలతో, ముఖ్యమైన సిద్ధాంతాలను ఉపయోగిస్తూ డిజైన్ లే ఔట్ ను తయారుచేయడం కూడా ఈ వర్క్ షాప్ లో ఏర్పాటు చేశారు . డిజిటల్ వర్క్ ను తయారుచేయడానికి సహాయపడే సాఫ్ట్ వేర్ ను కుడా పాల్గొన్నవారికి అందచేయడమైనది. హేండ్స్ – ఆన్ ల్యాబ్ సెషన్ పై డిజైనింగ్ సిద్ధాంతాలను ఉపయోగిస్తూ పోస్టర్స్ ను తయారుచేయడం పై దృష్టి నిలిపారు. ఈ వర్క్ షాప్ ద్వారా పాల్గొన్నవారు డిజైనింగ్ నేర్చుకోవడమే కాకుండా డిజైనింగ్ లో విస్తృతమైన అభ్యాసీ బృందం ద్వారా మిషన్ లబ్దిని పొందగలదు.

## సెమినార్ ఆన్ స్ట్రెస్ మేనేజ్మెంట్

జైపూర్ , రాజస్థాన్

జనవరి 8, 2012 న HDFC Life, జైపూర్ రీజనల్ ఆఫీస్ లో ఒక సెమినార్ ను ఏర్పాటు చేసారు. దీనిలో పాల్గొన్నవారు HDFC Life బ్రాంచ్ మేనేజర్లు. మనస్సును క్రమబద్ధంచేసి వత్తిడిని అధిగమించడానికి, ధ్యానం ద్వారా ఆత్మావలోకనం చేసుకోవడానికి అలానే సహజమార్గం అందించేదానిని అవగాహన చేసుకోడానికి వారు ముందుకు వచ్చారు.

సోదరులు సందీప్ నయ్యర్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయగా జైపూర్ CIC సోదరులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ మన దైనందిన జీవనంలో పోటీతత్వాన్ని ఎదుర్కోడానికి ధ్యానం ఉపయోగకారిగా ఎలా ఉంటుందో తెలియచేశారు.

ఇంటరాక్టివ్ సెషన్లో డెలిగేట్స్ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సెమినార్ ప్రతీ ఒక్కరికి సరైన మార్గానికి దారి చూపింది.

## స్పెక్ట్రం స్పిరుట్యువల్ క్లబ్ నాందేడ్ ఆశ్రమ సందర్శన



జనవరి 27, 2012 న స్పెక్ట్రం స్పిరుట్యువల్ క్లబ్ నుండి పదిహేను మంది సోదరీలు సహజమార్గం గురించి తెలుసుకోడానికి నాందేడ్–ఫాటా ఆశ్రమానికి వచ్చారు.

సోదరి శుభా ఆప్టె ఏర్పాటు చేసిన ప్రశ్నోత్తరాల సదస్సులో అర్థవంతమైన జవాబులు అందరిలో నుండి బయటకు వచ్చాయి.

తరవాత సహజమార్గాన్ని అత్యంత వివరణలతో సోదరీలు సురభి, వైద్య లు అందరికీ పరిచయం చేశారు. కిచెన్ వాలంటీర్లు తయారుచేసిన రుచికరమైన భోజనాన్ని అతిధులు ఆశ్రమంలోని నీడ నిచ్చే చెట్ల క్రింద స్వీకరించడంతో వారి పర్యటన ముగిసింది.



# గుల్బర్గా ఆశ్రమం

# కాంతి కేంద్రం

## బాబూజీ మహరాజ్ నాటిన విత్తనాలు

ఉత్తర కర్ణాటక కు గుల్బర్గా, డివిజనల్ హెడ్క్వార్టర్స్ కాకుండా బహ్మనీ రాచరికానికి పుట్టినిల్లు. 1957 సంవత్సరంలో మిషన్ ఇక్కడ ప్రారంభమయ్యింది, కీర్తి శేషులు సోదరులు సార్నాడ్ జీ ఈ సెంటర్ మొదటి అభ్యాసీలలో ఒకరు. తదుపరి చాలా సంవత్సరాల పాటు ఆయన మిషన్ కు సెక్రటరీగా తన సేవలను అంద చేశారు.

బాబూజీ మహరాజ్ 1957, 1963, 1968 సంవత్సరాలలో ఈ సెంటర్కు విచ్చేయడం ద్వారా ఈ సెంటర్ కు వృద్ధి చేసారు. డిసెంబర్ 15, 1957 న గుల్బర్గా లో జరిగిన వార్షికోత్సవ సందర్భంగా ప్రేమతో ఇచ్చిన సందేశంలో సహజమార్గాన్ని సరళతరం చేస్తూ ఇలా అన్నారు: "...నా వ్యక్తిగత అనుభవం ఆధారంగా సులభంగా ఆచరణీయమైన ఒక సరళమైన పద్ధతిని మీకు సూచిస్తున్నాను. దీనిని ప్రతీ ఒక్కరూ తేలికగా ఆచరించవచ్చును. ఎవరైతే తన హృదయాన్ని పూజ్యగురుదేవులకు కానుకగా అర్పించతలచారో, వారు ఇక పై చేయవలసినదేమీ ఉండదు. అనంతత్వం లోనికి విలీనమయ్యే స్థితికి వారిని ఇది సహజంగానే చేరుస్తుంది."





## ఆశ్రమము – కార్యక్రమాలు

ఆశ్రమం 450 మంది అభ్యాసీలు ఉండగా, ఆదివారం సత్సంగానికి సుమారు 170 మంది అభ్యాసీలు హాజరవుతుంటారు. ప్రస్తుతం ఫౌండేషన్ వేసిన సేడమ్ ఆశ్రమం రైల్వేస్టేషన్ కు ఐదు కిలోమీటర్ల దూరాన ఉంది. మార్చ్ 24, 1993న మాస్టర్ ఆశ్రమానికి ఫౌన్డేషన్ వేయగా మే 13, 1994న ఆశ్రమం ప్రారంభించడం జరిగింది. 18000 అడుగుల విస్తీర్ణతతో రెండంతస్థుల భవనంగా, 300 మంది కూర్చునే విధంగా ఒక ధ్యానమందిరం, డార్మెటరీ, ఆఫీస్ రూమ్, కిచెన్, టాయ్లెట్ బ్లాక్, బుక్ స్టొర్, అలానే లైబ్రర్ తో దీనిని నిర్మించారు. సత్సంగాలు ఆదివారం, మంగళవారం, బుధవారం, అలానే గురువారం సాయంకాలాలు ఇక్కడ నిర్వహిస్తుంటారు. వ్యక్తిగత సిట్టింగ్లు ప్రతీ శుక్రవారం, శనివారం సాయంకాలాలు ఇక్కడ ఇస్తుంటారు. అంకిత భావం కలిగి ఉన్న వాలంటీర్ల బృందం ఒకటి ఇక్కడి మిషన్ కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది.



## శరణాగతి రహస్యం

మాస్టర్ ఈ సెంటర్ అలానే ఆశ్రమ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు 1984, 1987, 1989, 1990, 1993, 1994, 1998, 2002 సంవత్సరాలలో ఇక్కడకు విచ్చేశారు. ఆయన ఇది వరలో పర్యటించినప్పుడు శరణాగతి, ఆధ్యాత్మిక ప్రగతికి గల రహస్యాన్ని వెల్లడించారు. శరణాగతి అంటే మాస్టర్ గారి కోసం పని చేయడం తప్ప వేరేదీ కాదని," అన్నారు. "శరణాగతి అనేది ఒక్క పదం మాత్రమే కానీ అత్యంతావశ్యకమైన ప్రవృత్తులనన్నింటినీ కలబోసుకుని శరణాగతి ఉంటుంది. నేననుసరించిన సులభమైన, మార్గం ఆయన కార్యాన్ని చేపట్టి నిరంతరం చేస్తూ ముందుకు కొనసాగడమే."



## భవిష్యత్తు

ఈ మధ్యకాలంలో 35 ఎకరాల స్థలాన్ని సేడం రోడ్లో తీసుకోవడం జరిగింది. 12 ఎకరాలు మిషన్ కు, మిగిలిన స్థలాన్ని అభ్యాసీ నివాస గృహాల నిమిత్తమై కేటాయించడం జరిగింది. మాస్టర్ క్రొత్త ఆశ్రమానికి "బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, గుల్బర్గా" అని, అభ్యాసీ నివాస గృహసముదాయానికి "యోగ జీవన ఎన్క్లేవ్" అని పేరు పేట్టారు. తదుపరి జరిగిన స్థాయి ఈ వృద్ధితో భవిష్యత్ గుల్బర్గా ఆశ్రమ పెరుగుదలను చూపుతోంది.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**
© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.